A

# పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

**శాంతిస్వరూప్**

# పెట్టుబడి!

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

'చాతకానితనానికి మరో పేరు—మంచితనం — తెల్సా?' —

సుస్మిత ఆరోజు సాయంత్రం కాఫీ కప్పు అందిస్తూ అంది మొగుడితో నర్మగర్భంగా!

అమీర్ పేట్‌లో వున్న అతిఖరీదైన శ్రీకాంతి శిఖర ఫ్లాట్స్‌లో వున్న నాల్గో అంతస్థుల్లో బాల్కనీలో, అల్యూమినియం ఈజీ చైర్లో కూర్చున్న తారాశశాంకరావు ఆ మాట విని వులిక్కిపడ్డాడు! అందుకు గుర్తుగా టీపాయ్ మీది జీడిపప్పు ఉప్మా ప్లేటు వణికింది.

"అంటే?"— తారాశశాంకరావు అర్థమయ్యీ — అవనట్టు అడిగాడు.

అతగాడికి తెల్సు సుస్మిత బాణం ఎటువైపు గురిపెట్టిందో — అయినా అడిగాడు, ఆమె అంతరార్థం ఏంటోనని?

"కాలీడుస్తూ నడుస్తున్నవాడికి, చెప్పుతెగిందని మరోడు చెప్పాలా"—

సుస్మిత కాఫీకప్పు టీపాయ్‌మీద పెట్టి — అలవోకగా ఓ చూపు చూసి, అసలే ఎర్రటి లేత గులాబీరంగు పెదాల్ని మునిపళ్ళతో నొక్కిపట్టి మరింత ఎరుపు చేసి, ఎక్కుపెట్టిన విల్లులా వంకర తిప్పి, ట్రిగ్గర్ నొక్కని రివాల్వర్‌లా, నున్నలా చుట్టి — పాల నురుగురంగు నైలెక్స్ చీర కొంగుని బొడ్లో దోపుకుని వెనక్కి గిరుక్కున తిరిగి వెళ్ళింది!

ఆ విసురులో ఆమె పొడవాటి జడ తారాశశాంకరావు బుగ్గలకి తగిలింది! (ఏదో మధురానుభూతి ఎగసింది ఎదలో) కోపంగా మూర్ఛామనుకుని గిరుక్కున తిరిగిన, తారాశశాంకరావు, పిడికెడు దాటని నడుమూ, చీరె కట్టుకే తెల్ల జాకెట్టుకి మధ్యన నదీలోయలా వున్న, అతి తెల్లని సుస్మిత శరీరం — మరీ వల్లబరిచేసాయి!

'హు'—

మంచితనం గుర్తుకొచ్చి, చల్లార్తున్న కాఫీ సిప్ చేసాడు! ఆ ఫ్లాట్లో వాళ్ళిద్దరే వుంటారు!

తారాశశాంకరావు కార్ల టైర్లు అమ్మే కంపెనీకి స్థానికంగా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్! అందగాడు!

నూటికి తొంభై తొమ్మిదివ్వర పాళ్ళు భార్యా విధేయుడు — కారణం:

సుస్మిత తండ్రికున్న పరపతితో ఇతనికి పెద్ద ఉద్యోగం వచ్చింది!

తారాశశాంకరావూ సుస్మిత కాలేజీలో ప్రేమికులు!

పార్కుల్లో ప్రేరితులు, పడకటింట్లో పరిమితులు పెరిగిన ప్రణయ దంపతులు!

అంతా బావేవుంటే మన కలానికీ కష్టమెందుకు!??

వారి పెళ్ళయి మూడేళ్ళైంది.

ఏనాడూ వారి మధ్య పొరపొచ్చాలూ లేవు — రాలేదు!

అవసరమైనప్పుడు పొరలు తీసెయ్యటం తప్ప!

ఈ మధ్య రెండు సం + ఘటనలు ఒకేసారి జరిగాయి!

ఒకటి. ఎవరూ దిక్కు లేరంటూ, వంటపనికి కుదుర్చుకోమని ఫ్లాటుకి ఓ పద్దెనిమిదేళ్ల సావిత్రి వచ్చింది!

ఆ అమ్మాయి స్థితి చూసి జాలిపడి, సుస్మితకి చేదోడుగా వుంటుందని, తారాశశాంకరావే "సరే" అన్నాడు!

సావిత్రి వచ్చి అడిగినప్పుడు, సుస్మిత బజారుకెళ్ళింది.

తారాశశాంకరావొక్కడే వున్నాడు — ఇంటి పెద్దగా అవునన్నాడు!

ఆనాటి నుంచీ ఆ అమ్మాయి ఇంట్లో పనిచేస్తోంది!

సుస్మిత సావిత్రిని తారాశశాంకరావు దగ్గరికి ఎక్కువగా రానివ్వదు — వంటిల్లు, వెనక వరండాల్లోకే పరిమితం చేస్తుంది! సావిత్రి చాలా చలాకీ పిల్ల! ఆ విషయం సుస్మితకి తెల్సు! ఆమె భయం ఆమెది!

"హారతికర్పూరం ఎంత మంచి పరిమళం వున్నదైనా అగ్గి అంటుకుంటే భగ్గుమంటుంది!—

అని అనుకుంటూ పైకి అంటుంది సుస్మిత!

కాలేజీ రోజుల్లో కవిత్వాలు రాస్తూండేది!

"అంటించకపోయినా, అంటు

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్
సెన్సేషన్ కథ
రెండవ పేజీ
చదువుతున్నారు



కోకపోయినా అది ఇగ్గి కాదు — బిగ్గ్ అయి వుంటుంది"—

తారాశశాంకరావు అనుకుంటాడు లోలోపల—

పైకి అనడు!

అదే మంచితనం అంటే — అని సమర్థించుకుంటాడు!

సుస్మిత కథ ఒక సం+ఘటన మాత్రమే!

సుస్మితని, ఆమె భర్త మీదున్న ఆమె నమ్మకాన్ని మరీ సూపర్‌ఫాస్ట్ మిక్సీలా నమిలేసిన మరో సం+ఘటన ఇంకోటుంది!

రెండు:

తారాశశాంకరావు ఆఫీసులోకి అతని కోసం కొత్తగా ఒక అన్‌మారీడ్ యంగ్ బ్యూటిఫుల్ లేడీ 'స్టెనో'ని అపాయింట్ చేశారు.

ఆ సంగతి సుస్మితకి తారాశశాంకరావే చెప్పాడు!

చెకుముకి రవ్వరాజుకుంది అక్కడే—

అయినా సహనశీలవతినన్న గుణ ప్రదర్శన కోసం వూరుకుంది.

ఆ అధ్యాయం అలాగే వుంటే కథకి అవకాశం వుండేది కాదు.

ఆ అమ్మాయి చాలా, చాలా, చాలా, చనువేర్పింది!

ఒకరోజు తారాశశాంకరావు ఇంటికి తనకొచ్చే బ్రీఫ్‌లో 'ఐలవ్‌యూ — వాట్ ఎబౌట్ యూ' అన్న గ్రీటింగ్ కార్డు పెట్టింది!

ఆ కార్డు మీద బొమ్మలో ఆడపిల్ల బోర్లా పడుకుని పారదర్శక దుస్తుల్లో కుడికన్ను కొడ్తోంది!

పెదాల మీద నిలబెట్టిన సగం నిండిన 'వైన్' గ్లాస్ వైపు వేలెత్తి చూపుతోంది!

ఆ మర్నాడు పొద్దున తారాశశాంకరావు ఆఫీసుకెళ్ళే టైముకి బ్రీఫ్ సర్దుతున్న సుస్మిత ఆ కార్డు చూసింది!

61వ పేజీ చూడండి



56వ పేజీ తరువాయి

న్ని రెత్తుకొచ్చింది!
చించి పారెయ్యబోయి
తమాయించుకుంది!
ఆ సాయంత్రం తారాశంకరావుతో

**సెంటర్ సెన్సేషన్**

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు

తగువేసుకుంది ఆ స్టైపోని తీసేయించమని.

"తొంగితేనే వంగదీసి స్వారిచేస్తారు—

ఆ అమ్మాయి తేలికగా ప్రవర్తిస్తే తనే చులకనవుతుంది.

నే తొందరపడితే, నవ్వులపాలవుతాను—

నేనేదో చెయ్యబోయానని నల్గురికీ చెప్తుంది.

మందలిస్తాలే – కలతపడకు"—

సుస్మితకు సర్దిచెప్పాడు.

"చేతకానితనానికి మరో పేరే మంచితనం తెల్సా?"

అని విసురు విసిరిందో సుస్మిత ఆనాడే!

అనుమానం ఆవకాయ మానె మరకలాంటిది!

బట్టకి అంటుకున్న తర్వాత పుతికినా వదల్దు!

మరింత ముగ్గా చెప్పాలంటే—

అనుమానం కలగటం ముగుక్కాలవలో ముప్పావలాపడేసి వెతుక్కోవడమే.

ఆ మురుక్కాలవ మీద మూతపెట్టినా లోపల మురుగునీళ్ళు

పారుతూనే వుంటాయి!

సుస్మిత తారాశశాంకరావు ఇచ్చిన ఎక్స్ప్లనేషన్‌కి సంతృప్తి పడకపోయినా, ధైర్యం చేసి తారాశశాంకరావు ఆఫీసులో ఎంక్వైర్ చెయ్యలేక పోయింది!

కారణం—

నిజమని తేలితే తను భరించలేదు.

అబద్ధమని రుజువైతే — తన భర్త మీద అనుమానపడుతున్న భార్యగా — చులకనవుతుంది!

ఈ సందిగ్ధావస్థలో జుట్టు పిక్కుతీసుకుంటున్న సుస్మితకి, స్నానానికి నీళ్లు తోడానని చెప్పిన సావిత్రి కళ్లెదుట కనపడింది!

వామనఛాయ? గుండ్రని భుజాలు, గుండటి కళ్ళు, ఎత్తయిన కళకళలాడుతున్న పడుచు గుండెలు, బలిష్టమైన పిక్కలు—

మొహంలో బతుకెళ్ళదీస్తే చాలన్న — అతిస్వల్ప లక్ష్యం అమాయకత్వం!

అంతే సుస్మితకి గొప్ప అయిడియా వెలిగింది!

"సావిత్రి — నేను అర్జంటుగా రాత్రికి మా నాన్నగారూరెళ్ళి ఎల్లుండి వస్తాను. నువ్వు ఇల్లు జాగర్తగా చూసుకోగలవా?"

సుస్మిత తువాలు లంగా, బ్రా తీసుకుంటూ అడిగింది.

"ఎందుకలా అడిగారండీ అమ్మగారూ — రోజూ పని సరిగ్గానే చేస్తున్నాగదా"—

సావిత్రి గొంతులో, ఆ కొత్త నీడ, తిండికి ఆధారం పోతాయేమోనన్న భయం, స్పష్టంగా కనిపించాయి!

"అది కాదే — అయ్యగారొక్కరే వుంటారు—

ఎల్లుండి పొద్దునే వచ్చేస్తాగా — అదీగాక ఫోను వుండనే వుండే 'సరేనా'?

సావిత్రి సమాధానానికి ఎదురుచూడకుండా సుస్మిత స్నానాల గదిలోకెళ్ళింది!

తారాశశాంకరావుకి తన మీద మోజుతగ్గి మరో ఆడ పొందుకి, అడ్డదార్లు తొక్కుతున్నాడా లేదా అన్నదానికి—

సావిత్రిని బలమైన పావుగా వాడుకుంది!

ఒంటరితనం కల్పిస్తే మగవాడి నీతి బయటపడ్తుంది! తారాశశాంకరావు నీతి తప్పాలని ప్రయత్నిస్తే—

సావిత్రి తేలిగ్గా వూరుకోదు — అల్లరి చేస్తుంది!

తను వెనక్కి వచ్చిన తర్వాత, సావిత్రిని అనుమానం రాకుండా అడిగి తారాశశాంకరావు మీద తనలో మొలకెత్తిన అనుమానం తీర్చుకోవచ్చు?!

ఇది లాభకరమైన పెట్టుబడి!

మనసులో తీర్మానించుకుని — సుస్మిత సూట్‌కేస్‌లో బట్టలుసర్దుకుని — తారాశశాంకరావు ఆఫీసుకి ఫోన్ చేసింది!

స్టెనో రిసీవ్ చేసుకుంది — గొంతు తియ్యగా వుంది!

ముక్తసరిగా మాట్లాడి, తారాశశాంకరావు కిమ్మంది!

"ఏంటి స్మితా"— చాలా కాజువల్‌గా అడిగాడు—

"... వెళ్తాను — ఎల్లుండి వస్తాను"—

సుస్మిత చాలా తెలివిగా తన లోపలి భావాలు అణుచుకుని, నిర్ణయం చెప్పి (అబద్ధమే — వాళ్ళ నాన్న రమ్మన్నారని) ఒప్పించింది!

"సరే — నీ ఇష్టం" తారాశశాంకరావు ఒప్పుకున్నాడు!

"త్వరగా ఇల్లు చేరండి — సావిత్రి ఒక్కతే వుంటుంది"

ఫోను పెట్టేస్తూ ఒక్కతే అన్న పదం ఒత్తి పలికింది!

తర్వాత కాసేపటికి సుస్మిత ఆటోలో వాళ్ళ నాన్నగారింటికి వెళ్ళింది!

సావిత్రి ఇల్లంతా సర్ది! తలంటి పోసుకుని—

అమ్మగారి చీర కట్టుకుని అయ్యగారికి వంట చేసి పెట్టి ఎదురుచూస్తూ నిలబడింది!

అయిదింటికి తారాశశాంకరావు ఆఫీసునుంచి తిన్నగా ఇంటికివస్తూ మెడికల్ షాప్‌లోకెళ్ళి ఏదో మందులుకొని ఇంటికొచ్చాడు!

ఆరోజు ఆ ఫ్లాట్లో టీవీ రాత్రి చాలా సేపువరకూ మోగుతూ వాగుతూనే వుంది!

టీవీ కట్టేసే సమయానికి ఫోన్ మోగింది!

"హల్లో — ఎవరండీ"—

సావిత్రి గొంతు నిద్రలో లేచినట్టుగా పలికింది.

"నేనేనే సావిత్రి — అయ్యగారొచ్చారా?"

సుస్మిత అడిగింది.

"నిద్దరోతున్నారమ్మా లేపమంటారా?"—

సావిత్రి అడిగింది.

సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.

తారాశశాంకరావు ఎట్టి పరిస్థితుల్లోనూ పదిన్నర దాటి మేలుకోలేదు!

అదీ సుస్మిత పరీక్ష — నమ్మకం!

"వద్దులే — రేపు మధ్యాహ్నం వచ్చేస్తానని చెప్పు అయ్యగారితో"—

సుస్మిత ఫోన్ పెట్టేసింది!

సావిత్రి రిసీవర్ హుక్‌మీద పెట్టేంతర్వాత కిసుక్కుమన్న నవ్వుల గుసగుసలు ఫోన్లోవినపడ్లేదు.

** ** **

సుస్మిత—

తారాశశాంకరావు —

ఆ రోజు రాత్రి మరీ దగ్గరగా వున్నప్పుడు—

అతని గుండెల మీద తలవాల్చి మునివేళ్ళతో

చుబుకంతో ఆడుకుంటూ అంది సుస్మిత—

"అనవసరంగా అనుమానపడ్డాను — తారా — సారీ"

"వూ"— అర్ధనిమీలిత నేత్రుడై అన్నాడు.

"నిన్ను టెస్ట్ చెయ్యటానికి —నా పెట్టుబడి — బాగుందా??"

సుస్మిత, తారాశశాంకరావుని హత్తుకుంటూ అన్నది!

అతనికి అంతా చెప్పేసింది ఆమె!

"ఫర్‌గెటిట్"—

తారాశశాంకరావు సుస్మితని మరింత దగ్గరికి లాక్కుంటూ అనుకున్నాడు—

"నీకు వ్యాపారం తెలీదు — పెట్టుబడే తప్పు — దిగుబడి లెక్క తెలీదు"—

"వూ — మాట్లాడు" అంది సుస్మిత—

"మంచితనం అంటే ఎప్పుడూ చేతకానితనమే కానక్క..."

తారాశశాంకరావుని మరి మాట్లాడకుండా పెదాల తాళాలు బిక్కించింది.

సుస్మిత — స్మిత మానసంలో సంతృప్తిగా.

ఆ గ్రీటింగ్ కార్డు ఎవరు పంపించిందీ చెప్పలేకపోయాడు తారాశశాంకరావు!

వచ్చేవారం
మరో సెంటర్ సెన్సేషన్*